# లేడీ కళ్ళు

'ఈ ప్రపంచంలో అతి ముఖ్యమైనవేమిటని ఏగిరీశమో ప్రశ్నిస్తే అందమైన టీనేజ్ ఆడ పిల్లలని తక్కున జవాబు చెప్పేసే నేను, నువ్వదే స్థాయిలో అసహ్యించుకొనే వేమిటని మళ్ళీ అడిగితే అంద విహీనంగా వున్న ఆడ పిల్లలని చెప్పేస్తాను.'

ఇది బాబ్జీ సెంటిమెంటు. ఇదివరకు చాలాసార్లు చెప్పాడు. ఇప్పుడు మళ్ళీ చెప్పాడు.

''ప్రపంచంలో అంతా బాబ్జీవంటి యువకులే వుంటే అందంగాలేని ఆడపిల్లలంతా కట్టగట్టుకొని 'బే ఆఫ్ బెంగాల్'లో దూకాలి. అతగాడిమీద సరదాగా ఛలోక్తి విసిరినప్పుడు 'దానికి వీలుగా వుంటుందనేనేమో లేడీస్ హాస్టలు పక్కనే కట్టారు' అని బాబ్జీ తేలిగ్గా నవ్వేసేవాడు.

బాబ్జీ కొన్ని విషయాలను మరీ దారుణంగా అంచనా వేస్తాడు. యూనివర్సిటీ కొచ్చే అమ్మాయిల్లో చాలామంది చదువుకోసంరారట అలాగని రొమాన్సు కోసంకూడా కాదట. ఆ మాత్రం గ్లామరున్న ఆడపిల్లలు కాలేజ్ లెవెల్లోనే పెళ్లి రయిపోతారట. అందుచేత యూనివర్సిటీ కొచ్చే ఆడపిల్లల్లో తొంభై శాతం డిగ్రీ చదువు, అందవికారంఅనే రెండు అయోగ్యతలు కారణంగా పెళ్ళికాక చేసేది లేక వచ్చేవాళ్లేనట. ముక్కుపుడకలూ, బుట్ట లోలకులూ పెట్టుకుని కంచిదో, ధర్మవరానిదో పట్టుచీర కట్టుకొని ముఖంనిండా జుత్తునిండా పసుపు, కుంకుమ, పులుముకొచ్చే సాంప్రదాయ వాతావరణంలోంచి వచ్చిపడిన వాళ్ళనీ, గుడ్డికన్ను, నడ్డి వంకర, పీతనడక, స్థూల కాయం— ఇలాంటి అవలక్షణా లున్న ఆడపిల్లల్నీ చూసినప్పుడు వీళ్ళకి పెళ్ళిళ్లెలా అవుతాయా అని అమితంగా బాధపడిపోయేవాడు.

"ఆ పుణ్యం నువ్వేమీ కట్టుకోనక్కర లేదు, నువ్వే రంభనో చేసుకుందువుగాని

పైడిపాల

లేరా చిట్టి నాన్నా" అని సముదాయించినా అలాంటి ఆడపిల్లల్ని చూసిన రాత్రి అత గాడికి అన్నం సహించేదికాదు మొదట్లో. కాని తర్వాత యేం చేస్తాడు?—రోజూ ఆ తరహా మనుషుల్ని చూడ్డం తప్పక పోవడంతో కళ్ళతో రాజీపడి అట్టే బెంగ పడ్డం మానేశాడు!

"అందంగా వుండకపోవడం వాళ్ళ తప్పు కానప్పుడు వాళ్ళ నసహ్యించు కోవడం నీ తప్పు. నీ కే విస్ఫోటకమైనా వచ్చి నీ ముఖం అందవికారంగా తయా

"అసంభవం. ఆశకీ బ్రతుక్కీ అవినా భావ సంబంధం వుంది. నువ్వు బ్రతుకు తావు. అంతేకాదు ఒళ్ళంతా చెడి ఏ రోడ్డు ప్రక్కో పడి మూలిగే కుష్టురోగికి కూడా."

"ప్లీజ్ దయచేసి అటువంటి విషయా ల్లోకి వెళ్ళొద్దు" జీవితాన్నందంగా వూహించుకునే బాబ్జీకి అటువంటి విష యాలను విని సహించే శక్తికూడా లేదు! సుకుమారంగా జీవితాన్ని గడిపేస్తున్న బాబ్జీని సిద్ధార్థుడిలా అంతఃపురానికి

---

బెదురు చూపులకు లేడి కళ్ళను గూర్చి వర్ణించినట్లే భవి ష్యత్తులో జరుగబోయే కార్యక్రమాన్ని లేడీ కళ్ళలో పసిగట్టవచ్చు!

---

రయితే నీ లాంటి మనుషులు నిన్నెంత అసహ్యించుకుంటారో ఆలోచించావా? ఆ పరిస్థితులలో సౌందర్య రాహిత్యం నుంచి నువ్వెంత నరక మనుభవిస్తావో వూహించుకొన్నావా?" ఇలాంటి ప్రశ్నలు వేసినప్పుడు బాబ్జీ ముఖం గంభీరంగా మారిపోయేది.

"అవును. అంత సౌందర్యాన్ని చూడలేక పోవడంకూడా మానసిక బల హీనతే. కాని నువ్వు చెప్పినట్టు నేను అందవికారంగా వుండడం సంభవిస్తే ఏ ఆత్మహత్యో చేసుకొనేవాణ్ణి."

పరిమితం చేయక పోయినా కార్డురా పారేస్తే కనకవర్షం కురిపించే ఖరీదైన జీవితానికలవాటు చేశారతని తల్లి దండ్రులు.

సుందరి మా క్లాస్‌మేట్. ఆమెలో విశ్ష్టాంశాలైన చిన్నకళ్ళు. స్థూలకాయమూ చూసి పిల్లేపగు అని పేరుపెట్టారు నిజా నికి ఆ నిక్‌నేమ్ తగిలించిన వాళ్ళు సజా తీయులే. ఆమె క్లాసులో చేరినమొదటిలో అటెండెన్సు వేసినప్పుడల్లా ఆమె పేరు వచ్చేసరికల్లా ఘొల్లుమనేవారు. ప్రారం భంలో సుందరంటే బాబ్జీ బోల్డు జా

పడేవాడు. క్లాసులో చూడ్డానికే మనం యిబ్బంది ఫీలవుతున్నప్పుడు ఆవిడ రేపొద్దున్న లెక్చరర్‌గా వెళితే విద్యార్థులకు పాఠం యెలా హితవుగా వుంటుందని. నిజమే పాపం. వాళ్ళకు క్లాసు రమ్మంటే యెలా వస్తుందప్పుడు పైగా సైన్సు సబ్జెక్టాయె ఏ మెడిసనో చదవాలంటే సీటురావడం కష్టము. అందుకని ఆ బ్రహ్మాండంటూ ఒకడుంటే వాడికి అసిస్టెంటుగా కనీసం విద్యార్థినుల్ని సృష్టించడానికి విన్నపం వేసినా బాగుండేది.... ఇలా బాబ్జీ సానుభూతి చూపించినా 'వేళా కోళం కాదు. సీరియస్‌గా చెప్తున్నా' ననేవాడు ప్రత్యేకించి ఆ అమ్మాయి యెక్కడ వినబడుతుందో పలకరిస్తుందోనని యెడం మొడంగా తిరిగేవాడు. ఆ విషయం కనిపెట్టి కావాలని ఆ అమ్మాయి చేత మాట్లాడించడానికి ప్రయత్నించే వాళ్ళు మిగతా అమ్మాయిలు.

మొదటి వాక్యానికింత వుపోద్ఘాత మెందుకంటే సదరు సుందరికి అరవింద, ఉమ అనే యిద్దరు అందమైన రూమ్మేట్లు వున్నారు. ఉమ మా క్లాస్‌మేట్. అరవింద యూనివర్శిటీ బ్యూటీ. ఆ అరవిందును బయటకు పిలవడానికి నా సహాయం మడుగుతున్నాడు బాబ్జీ. స్వీటరాగిన పప్పుడు విన్న సుందరి, తీరా యితగాడు ఫ్యాన్‌కి చీటీయిచ్చి పంపిస్తే ఆ అంపించిందనే అందాలరాశి అలంకారం లెమకేలోపల చరచరా వచ్చేసి అవీ ఇవీ క్లాసుకి సంబంధించినవీ, సంబంధించనివీ అడిగేస్తుందని భయం. గులాబిపువ్వు మెప్పిన సామెతగా తయారయింది బాబ్జీ పని.

బాబ్జీ పెద్ద క్వాలిటీని చూసి కాక పోయినా అతడు వేసుకొనే డ్రెస్సు బట్టలు రాసుకొనే కవిత్వం చరిలోబుడు వెంట ఆతన్ని మోసే వాహనాన్ని చూసి ప్రేమించకపోయినా ఆతనంటే యిష్టపడేవాళ్ళు. ఎక్కడ కనిపించినా పలకరించేవాళ్ళు. సినిమాలకు, బీచ్‌లకు అతనితో తిరగడానికి యెగబడే అమ్మాయిలు బోలెడు మంది. అలా యెగిరిపడని అరవింద పరిచయం కోసం బాబ్జీ మా. శ్రీ. బొమ్మల్లో కళ్ళతో యెదురుచూసేవాడు.

అలాంటి బాబ్జీ ఒక రోజు అరవిందని బీచ్‌కి రమ్మని పిలమంటుంటే ఆశ్చ

ఎడ్వాన్స్‌మెంట్

● ''నాకు మతిమరుపు చాలా అధికమైంది డాక్టరు గారూ!'' అన్నాడు రోగి.

''అలాగా - నా ఫీజు ముందుగానే చెల్లించండి! చికిత్స తరువాత!'' అన్నాడు డాక్టర్.



క్యంగా వుంది. ఉమ, అరవింద కలిసి ఈ పూట బీచ్ కొస్తామని, వచ్చి పిలవ మని చెప్పారట.

"అరవింద రిజర్వుడుగా వుంటుంది కదా! నీతో బీచ్ కెలా వస్తానంది?" వెళ్ళ బోయేముందు సందేహనివృత్తి చేసుకో వడం ఆరోగ్యానికి మంచిదని అడిగేశాను.

"అదే మన ప్రతాపం. మామూలుగా రావడంకాదు. ఈ రోజు అరవిందతో చెయ్యికూడాకలుపుతాను. అదీ ఉమఎదుట" ఛాలెంజ్ విసిరేశాడు.

"ఉమను సాక్ష్యంగా పెట్టి పెళ్ళికాని చేసుకోవడం లేదు కదా!" లేకపోతే పెళ్ళికాని పిల్ల కళ్ళతో కళ్ళయినా కల పొచ్చుగాని యింత తొందరగా చెయ్యి కలిపెయ్యడమే పోసీ అని చెయ్యిస్తే ఆ యయాతిచేతిని పెర్మనెంట్ చేసేసుకున్న దేవయాని కథ గుర్తుకొచ్చింది.

"ఆ ప్రమాదమేమీ లేదు. నీ కను మానంగా వుంటే బెట్ చేస్తాను."

ఏమో దబ్బున్నపుడు చెయ్యి పట్టడాని కేముంది? అవసరమయితే మనిషినే పట్టే సాదనుకొని బయల్దేరదామని పైకి చూశాను—ఆకాశంలోకి కాదు. అంత కంటె అందమైన లేడీస్ హాస్టల్ టెర్రస్ కేసి అక్కణ్ణుంచి బీచ్ రోడ్ లో లేడీస్ హాస్టల్ కి వెళ్ళే స్టాప్ దగ్గర స్కూటర్ పార్క్ చేసి నిల్చున్న మమ్మల్ని కొన్ని ఆకారాలు తొంగిచూస్తూన్నాయి. చమవు

కుంటున్నట్టు పచార్లు చేస్తూనో....చీరతో లంగాలో ఆరవేస్తూనో.

ఇంతలో అప్ దిగివస్తున్న రెండు చీరకుచ్చెళ్ళుతాలూకు అలజడి మా గుండె లకు వినిపించి తీరా పరీక్షగా చూసేసరికి అరవింద, ఉమ అని స్పష్టంచేసి పారే శాయి.

"వాళ్ళే వస్తున్నారు. మరి నేనువస్తాను బ్రదర్, బెస్ట్ ఆఫ్ లక్" వాడుంటమం టున్నా వినిపించుకోకుండా ఫుట్ పాత్ మీదుగా రామకృష్ణ మిషన్ కేసి నడక సాగించాడు.

రామకృష్ణా మిషన్ దగ్గర్నుండి రోడ్డు అడ్డుపడి క్వాలిటీకేసి నడిచి బీచ్ లో చొర బడ్డాను. బోయ్ మీట్స్ గర్ల్ బాపతు కథలురాసే లర్నర్స్ మొదలు చేయితిరిగిన రచయిత వరకూ తెగవర్ణించిన విశాఖ బీచ్ ని చూస్తుంటే (మొదటిసారి కాదు) 'మూగ కాంచన కలరీతి' అన్నట్టుగా ఏదో చెప్పాలనుకాని ఏమీ చెప్పలేక పోయినా సాయంకాలపు పిల్లగాలుల్ని మాత్రం ఆస్వాదించగలిగే యువక హృద యానికూరట కలిగిస్తూ వాళ్ళెక్క డున్నారోనని చూసుకుంటూ మళ్ళీ అవైపే నడుస్తున్నాను.

లేడీస్ హాస్టల్ సెంటర్ దాటేము. కొంచెం ముందుకు వెళ్ళాం. ఇసుకలో యిద్దరమ్మాయిలూ ఓ అబ్బాయి కూర్చు న్నట్టు సంధ్య చీకటిలో మసకగా కని

పెన్తోంది. ఆత్రుతతో మరింత ముందుకెళ్లి చూశాను. సందేహం లేదు-వాళ్లే! బాబ్జీ అరవిందచెయ్యి పట్టుకొని వేళ్ళ, గోళ్ళ సుతారంగా మీటుతున్నాడు. అయ్య బాబోయ్, అసాధ్యుడే అనుకుని ఆబౌటర్న్ కొట్టేసి చీకట్లో కలిసిపోయాను.

* * *

ఆ రాత్రికి బాబ్జీని కలిసే అవకాశం లేకపోయింది. మర్నాడు మామూలుగా క్లాసుకొచ్చాడు బాబ్జీ. నేను మాత్రం ఉమ కనిపిస్తే అదోలా చూశాను. తప్పు చేసిన దానిలా - పోసీ చెయ్యడానికి కారణభూతు రాల్లా తల వంచుకుంటుందనుకున్నాను. కాని ఆ చిహ్నాలే లేవు. కాలేజీల్లోలా యూనివర్శిటీ గోడల మీద బాబ్జీ, అరవిందల పేర్లు కనిపిస్తాయేమోనని కించిత్ భ్రాంతి పడ్డ నేను కొంచెం ఆశ్చర్యపడక తప్పలేదు. 'యూనివర్శిటీ స్టూడెంట్సు హృదయాలెంత విశాలం' అనుకున్నాను.

క్లాసయిన తర్వాత కాళ్ళా వేళ్ళా బడి బాబ్జీని బ్రతిమలాడాను విషయం చెప్పమని. వాడికేమైనా వశీకరణ మంత్రమో, మూలికో దొరికుండాలని నా అనుమానం.

"అరవింద చెయ్యేకాదు గతనెల్లో బాటనీ వాళ్ళతో పిక్నిక్ వెళ్ళినప్పటినుంచి యూనివర్శిటీలో అందమైన ఆడపిల్లల చేతులన్నీ పట్టేశాను" వీడోదో వసంత మాసంలో మన్మథుడిలా మాట్లాడు తున్నాడే!




అవున్నా. అక్కయ్య (అలా పిలిచే గర్ల్ (ఫ్రెండ్) గెస్టుగా పిక్నిక్‌కి పిలిస్తే అక్కడ మరీ చేరబడిన వసంతికి సరదాగా జ్యోతిష్యం చెప్పాను. అంతే— అక్కడ్నుంచి నాకు రాదు మొర్రో అన్నా మీదబడి

చేతులిచ్చారు మిగతా ఆడపిల్లలు. సరే, చిట్కా దొరికిందని అవతారంమార్చాను. వసంత మన ఉమరూమ్‌లో నా గురించి చెబితే అప్పట్నుంచి అరవింద ఉమను చంపేస్తుందట. తనక్కూడా చెప్పించ మని. అదీ విన్నటి విషయం....'' బాజ్జీ విజయగర్వంతో నవ్వుతున్నాడు.

''నీకు నిజంగా జ్యోతిష్యం రాదా?'' అనుమానం తీరక అడిగాను.

''రాదు సరికదా, నమ్మకంకూడాలేదు. కాని వాళ్లు వింటేగా'' చరిత్రేకాదు. పురాణంకూడా పునరావృతమవుతుం దనుకున్నాను. అర్జునుడులాంటి బాజ్జీని చూస్తూ.

కథా కమామిషూ చెప్పేసి సస్పెన్స్‌కి మంగళం పాడేసిన బాజ్జీ చెయ్యిని 'హాయ్' అంటూ మెత్తగా నొక్కేసి స్కూటర్ ఎక్కేశాను. లైబ్రెరీదగ్గర గుమి గూడిన ఆర్ట్స్ కాలేజి అమ్మాయిల తల ల్లోని పూల వాసనలను దూసుకుంటూ స్కూటర్ పరుగెత్తింది.

* * *

లేడీస్ హాస్టల్‌లో మమ్మల్నిద్దర్నీ ప్రేమపక్షులుగా చెప్పుకొనే పాత పరి చయం ఉమది, నాదీ! అందుకే ఆ రోజు వాళ్ళను పిలవమని బాజ్జీ నన్ను కోరడం! ఎప్పుడైనా వాళ్ళ హాస్టలుకి వెళితే గార్డె నులో కూర్చుని చదువుకి సంబంధించిన విషయాలతో బాటు పిచ్చాపాటీ మాట్లాడు కోవడంకూడా పరిపాటి.

ఓ ఆదివారం సాయంకాలం లేడీస్ హాస్టల్ గార్డెన్‌లో కూర్చుని అవీయవీ చెప్పుకుంటున్న సందర్భంలో ఉమ విశ్వ విద్యాలయ విద్యార్థుల శాస్త్రీయ దృక్పథం గురించి లెక్చరు దంచేస్తుంటే సడెన్ బ్రేక్ వేశాను.

''ఈ స్థాయిలో కూడా జ్యోతిష్యాన్ని నమ్ముతున్న వాళ్ళింత మందున్నప్పుడు శాస్త్రీయ దృక్పథం సామాన్యుల కెలా సాధ్యం?''

ఉమ ఆశ్చర్యంగా చూసింది.

''మరో రహస్యం చెప్పనా? మీ రను కుంటున్నట్టు బాజ్జీకి జ్యోతిష్యం రాదు....''

"అంత కంటె మంచి రహస్యం చెప్పనా? మీ రనుకుంటున్నట్టు బాజ్జీకి జ్యోతిష్యం రాదని మాకు తెలుసు"

"మరి మీ రందరూ. ." ఆమె వైపు అయోమయంగా చూశాను సమాధానంగా ఉమ అందమైనా లేడి కళ్ళు (కాదు....కాదు లేడీ కళ్ళు) చిలిపిగా మిలమిల్లాడాయి! *

---

శ్రీమతి యద్దనపూడి సులోచనరాణిగారి ఆశలశిఖరాలు యథాశీతిగా మార్చి నెల నుంచి ప్రచురించబడుతుంది.

—మేనేజర్